# కార్మికుల హక్కుల కోసం పోరాడుతా..


- సంఘటిత, అసంఘటిత కార్మికులు ఏకం కావాలి
- ఐకమత్యంతోనే హక్కుల సాధన
- బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్



హనుమకొండ చౌరస్తా : లష్కర్‌బజార్‌లో జెండా ఎగురవేసి మాట్లాడుతున్న దాస్యం వినయ్‌భాస్కర్

హనుమకొండ చౌరస్తా/కాజీపేట, మే 1 : కార్మికుల హక్కుల కోసం పోరాడుతానని బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. మే డే సందర్భంగా లష్కర్‌బజార్ వద్ద హమాలీలు, ప్లంబింగ్ వర్కర్స్ యూనియన్ల ఆధ్వర్యంలో, కాజీపేట రైల్వే స్టేషన్ ప్రాంగణంలో ఆటో అడ్డాలో ప్రతాపరుద్ర ఆటో యూనియన్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని జెండా ఎగురవేశారు. కాజీపేటలో అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్మిక శాఖ పరిధిలో 4 వేల ఇన్సూరెన్స్ దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, అధికారులు స్పందించాలని, పని ప్రదేశాల్లో కార్మికులకు వసతులతో పాటు వేతనాలు, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. ఎందరో కార్మిక సోదరుల పోరాటాలు, ప్రాణత్యాగాల ఫలితంగా కొన్ని హక్కులు సిద్ధించాయని, వాటిని కాపాడుకుంటూ ఇంకా న్యాయంగా దక్కాల్సిన హక్కుల కోసం పోరాడుదామన్నారు. భవన నిర్మాణ, అనుబంధం రంగాల వారు బోర్డు పరిధిలో సభ్యత్వం తీసుకొని లబ్ధిపొందేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నామని చెప్పారు. కార్మికుల పిల్లలు బాగా చదువుకొని ప్రయోజకులు కావాలన్నారు. నగరంలోని ఆటో డ్రైవర్లు, అసంఘిటిత కార్మికులతో తన కుటుంబానికి 30 ఏండ్లకు పైగా అనుబంధం ఉందన్నారు. కార్మిక కుటుంబాల లో వారి పిల్లలు ఉన్నత చదువులను చదివించేందుకు, వారి సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. కేంద్రం, రాష్ట్రంలో కార్మిక వ్యతిరేక ప్రభుత్వాలు ఉన్నాయన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలను నేరవేర్చాలన్నారు. అంగన్‌వాడీ, ఏఎన్ఎం, ఉపాధి హామీ కార్మికుల సమస్యల పరిష్కారానికి పోరాడుతానన్నారు. కార్యక్రమంలో నాయకులు గొర్రె విజయ్‌కుమార్, నన్నెబోయిన రవి, మ్యాదరబోయిన రమేశ్, రవి, కృష్ణయ్య, నయీమొద్దీన్, ఎన్ఐటీ హరి, చాగంటి రమేశ్, ఎంజాల మల్లేశం, నాయిని రవి, కొలిపాక లింగయ్య, గంద్రాతి వెంకటేశ్వర్లు, ఆర్పీఎఫ్ సీఐ చటర్జీ, కార్పొరేటర్ సంకు నర్సింగరావు, ప్రతాప రుద్ర ఆటో యూనియన్ అధ్యక్షుడు మొట్ల నర్సింగ్, ప్రధాన కార్యదర్శి సంతోష్, కోశాధికారి శంకర్ నాయక్, యూనియన్ నాయకులు గడ్డం నరహరి, పాలడుగుల రవి, శివ, బొక్క స్వామి, బచ్చు అనిల్ కుమార్, రమేశ్, సంపత్ పాల్గొన్నారు.

నమస్తే నెట్‌వర్క్ : జిల్లా వ్యాప్తంగా మే డే వేడుకలు ఘనంగా జరిగాయి. కాజీపేట పట్టణం, బాపూజీనగర్ పోచమ్మ దేవాలయ కమ్యూనిటీ హాల్‌లో స్థానిక అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి జెండా ఆవిష్కరించారు. పట్టణంలో అన్ని కార్మిక సంఘాల కార్మిక భవన్ నిర్మాణం కోసం 150 గజాల స్థలం మంజూరు చేశామన్నారు. మే డే స్ఫూర్తితో శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా కార్మికవర్గం ఉద్యమించాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. బాలసముద్రంలోని పార్టీ కార్యాలయం ఎదుట అరుణ పతాకాన్ని ఎగురవేశారు. జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి పాల్గొన్నారు. గ్రేటర్ 65 డివిజన్ పరిధిలోని ఎల్లాపూర్‌లో సీపీఐ సీనియర్ నాయకుడు గంగిళ్ల లింగారెడ్డి విగ్రహాన్ని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ఆవిష్కరించి అనంతరం ఎర్ర జెండా ఎగురవేశారు. దేశంలో కార్మిక రాజ్య స్థాపన ద్వారానే కార్మిక వర్గ సమస్యల పరిష్కారమవుతాయని సీపీఎం జిల్లా కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. హనుమకొండ సీపీఎం జిల్లా కార్యాలయంలో కమిటీ సభ్యుడు గొడుగు వెంకట్ అధ్యక్షతన జరిగిన మే డే కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నదన్నారు. కార్మికులకు వ్యతిరేకంగా తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మే 20న తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. ప్రజలు, కార్మికులు తమ హక్కుల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉద్యమించాలని మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి అన్నారు. పట్టణంలో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. ఆత్మకూరు మండలంలోని పెద్దాపురం, నీరుకుళ్ల, ఆత్మకూరు గ్రామాల్లో మే డే ఉత్సవాలను జరుపుకున్నారు. విశ్వేశ్వర్ తాపీ మేస్త్రీల సంఘం అధ్యక్షుడు మంద రవి పోచమ్మ సెంటర్‌లో జెండా ఎగురవేశారు. దామెర మండలంలోని ఊరుగొండలో బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు బండి సతీశ్ జీపీ కార్మికులకు నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. శ్రీలక్ష్మీనర్సింహస్వామి ఆటో యూనియన్ నాయకుడు పోలెపాక రాజు ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. దామెర, ల్యాదెళ్ల, కోగిల్వాయి, ఓగులాపురం, పులుకుర్తి గ్రామాల్లో జెండాను ఆవిష్కరించి కార్మికులు స్వీట్లను పంచిపెట్టారు. భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూరులో సీపీఐ మండల కార్యదర్శి అదరి శ్రీనివాస్ జెండా ఎగురవేశారు. కమలాపూర్‌లో సీపీఐ నాయకులు, ఉప్పల్ రైల్వే డంపింగ్ యార్డులో హమాలి కార్మికులు ఎర్ర జెండా ఎగురవేశారు. ధర్మసాగర్‌లో రెయిన్‌బో సన్‌రైజ్ పెయింటింగ్ యూనియన్ కార్మికులు ఎస్సీ కమ్యూనిటీ హాల్ నుంచి తెలంగాణ అమరవీరుల స్తూపం వరకు ర్యాలీ తీశారు. అనంతరం జెండాను అధ్యక్షుడు చిలుక అభిలాశ్ ఆవిష్కరించారు. ఐనవోలు, పున్నేల్, పంథిని, కక్కిరాలపల్లి, నందనం, రాంనగర్, రెడ్డిపాలెం, లింగామోరిగూడెం, ఉడుతగూడెం, గర్మిళ్లపల్లి, వెంకటాపురం, ముల్కలగూడెం, నర్సింహులగూడెం, కొండపర్తి, వనమాలకనపర్తి గ్రామాల్లో ఎర్ర జెండాలను ఎగురవేశారు. శాయంపేట మండలంలోని ప్రగతిసింగారం గ్రామంలో ఎంసీపీఐయూ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. తెలంగాణ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర సహాయ కార్యదర్శి వంగరి సాంబయ్య శాయంపేటలో జెండా ఎగరవేశారు. శాయంపేటలో ఆరికె శ్రీహరి స్తూపం వద్ద జెండా ఎగురవేశారు. ఎల్కతుర్తి మండలంలో టీఆర్‌ఎస్‌కేవీ, సీఐటీయూ, ఏఐటీయూసీ, ఆటో యూనియన్ తదితర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జెండాలను ఆవిష్కరించారు. సీఐటీయు కార్యదర్శి సింగారపు బాబు బల్దియాలో జెండా ఎగురవేశారు. పాపయ్యపేట చమన్, పోచమ్మమైదాన్‌లో సీఐటీయూ ఆధ్వర్యంలో జెండాలను ఎగురవేశారు.



దామెర : జీపీ కార్మికులకు నూతన వస్త్రాలను పంపిణీ చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకుడు సతీశ్



హనుమకొండ : జెండా ఎగుర వేస్తున్న సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు

## ‘మెస్ బిల్లు నుంచి మినహాయింపు ఇవ్వాలి’

హనుమకొండ చౌరస్తా, మే 1 : కాకతీయ యూనివర్సిటీ కామన్ మెస్‌లో భోజనం చేయని వారికి మెస్ బిల్లు నుంచి మినహాయింపు ఇవ్వాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తిరుపతి డిమాండ్ చేశారు. కేయూలో భోజనం చేయని విద్యార్థులకు సెలవుల్లో మెస్ బిల్లు మినహాయించాలని కోరుతూ రిజిస్ట్రార్ రామచంద్రంకు వినతిపత్రం అందజేశారు. సాగర్, సాయిగణేశ్, శ్రీసాయి, ప్రవీణ్, ధనరాజ్, గణేవ్, యుగేంధర్, వినయ్ ఉన్నారు.

## ప్రశాంత్‌నగర్‌లో చోరీ

కాజీపేట, మే 1 : గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తాళం పగులగొట్టి బంగారు వస్తువులను అపహరించుక పోయిన ఘటన కాజీపేట పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం జరిగింది. కాజీపేట సీఐ సుధాకర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని ప్రశాంత్‌నగర్‌కు చెందిన గురుకుంట్ల సంపత్‌కుమార్ గురువారం ఉదయం 11 గంటల సమయంలో ఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యులతో కలిసి బయటికి వెళ్లారు. మధ్యాహ్నం ఇంటికి వచ్చేసరికి ఇంటి తాళం పగులగొట్టి కనిపించింది. వెంటనే ఇంట్లోకి వెళ్లి చూడగా, సుమారు రెండున్నర తులాల బంగారు ఆభరణాలు కనిపించలేదు. భాదితుడు సంపత్ కుమార్ ఫిర్యాదుతో ఘటనా స్థలాన్ని ఎస్సై నవీన్‌కుమార్, సిబ్బందితో సందర్శించామని చెప్పారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వివరించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**ఉచిత కంప్యూటర్ శిక్షణ**
★ఉచిత కంప్యూటర్ శిక్షణ (Tally, PGDCA) విద్యార్థి కంప్యూటర్స్, డాల్ఫిన్ హోటల్ గల్లీ, వరంగల్ చౌరస్తా, వరంగల్. T&C Apply.
NTW-6585

**పాస్‌పోర్ట్ పోయినది**
★నేను, బసికె విజయ్‌కుమార్ S/o బసికె రత్నం నా యొక్క పాస్‌పోర్ట్ 2025 ఏప్రిల్ 20న లేబర్ కాలనీ నుండి వరంగల్ రైల్వే స్టేషన్ వెళుతుండగా దారిలో ఎక్కడో పడిపోయినది. నాపాస్‌పోర్ట్ నెం. J5092952 గల పాస్‌పోర్టు ఎవరికి అయిన దొరికితే నా ఫోన్ నెం. 9849776722 లలో సంప్రదించగలరని ప్రార్థన.
NTW-000

**పాస్‌పోర్ట్ పోయినది**
★నేను, మాదారపు రవికుమార్ S/o రామచంద్రయ్య R/o ఇ.నెం. 2-9-137/9/1, వికాస్‌నగర్, హన్మకొండ. పాస్‌పోర్ట్ నెం. F9896715 గల పాస్‌పోర్టు ఇళ్లు షిఫ్టింగ్ చేస్తుండగా కుడా కాలనీ ఏరియాలో పోయినది. నా పాస్‌పోర్టు ఎవరికి అయిన దొరికితే నా ఫోన్ నెం. 8008976649 కు సంప్రదించగలరు.
NTW-000

**PLOT FOR SALE**
★యాదాద్రికి సమీపంలో RRRకి దగ్గరలో మోత్కూర్ రోడ్ చీమలకొండూరు గ్రామంలో ఫార్మ్‌ల్యాండ్‌లో ప్లాట్స్ అమ్మబడును. Sq.yd.: 3,999/- మాత్రమే. వివరాలకు: 7989747927.
NT-330890

**CHANGE OF NAME**
I, ITIGI MANIK PRASAD R/o. H.No. 2-6-847, LIG 32/12, AP Housing Board Colony, Nakkalagutta, Hanamkonda, Hanumakonda Dist - 506001 T.G. Changed my name from ITIGI MANIKYA PRASAD to ITIGI MANIK PRASAD for all purposes.

**CHANGE OF NAME**
I, VAINALA KAVITHA R/o. H.No. 3-107, Shyampet Village, Shyampet Mandal, Hanumakonda Dist - 506319 T.G. Changed my name from KOTHAPELLY ARUNA to VAINALA KAVITHA for all purposes.

**CHANGE OF NAME**
I, SHAMALA RAMESH @ SAMALA RAMESH S/o Veeraiah, R/o. H.No. 4-17, Kothaguda Village and Mandal, Mahabubabad Dist - 506391 T.G. Changed my name from SHAMALA @ SAMALA RAMESH to SHAMALA RAMESH @ SAMALA RAMESH for all purposes.

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

## పార్ట్‌టైం అధ్యాపకుల సమ్మె విరమణ



సమ్మె విరమింపజేస్తున్న పార్ట్‌టైం అధ్యాపకులు

హనుమకొండ చౌరస్తా, మే 1 : కాకతీయ యూనివర్సిటీ పార్ట్‌టైం అధ్యాపకులు పది రోజులుగా కేయూ పరిపాలనా భవనం ఎదుట చేస్తున్న సమ్మె గురువారం విరమించారు. ఈ సందర్భంగా పార్ట్ టైం అధ్యాపకుల సంఘం అధ్యక్షుడు రాంబాబు మాట్లాడుతూ.. తమ సమస్యలు పరిష్కరించాలని నిరసనలు చేపట్టడంతో పాటు ప్రభుత్వానికి వినతి పత్రాలు అందజేశామని, రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న 927 మంది పార్ట్‌టైం అధ్యాపకులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. కేయూ రిజిస్ట్రార్ రామచంద్రం మాట్లాడుతూ.. పార్ట్‌టైం అధ్యాపకుల సమస్యలను పరిష్కరించడానికి తన వంతు సహాయం అందిస్తానన్నారు. పరీక్షల నియంత్రణ అధికారి రాజేందర్, డెవలప్‌మెంట్ ఆఫీసర్ వాసుదేవారెడ్డి, టీచింగ్ అసిస్టెంట్ ప్రణయ్, దేవోజీనాయక్, నరేందర్‌నాయక్, ప్రగతి, వినోద, భాగ్యమ్మ, సద్గుణ, యశోద, విజయ, మాధవి, విజయ్‌కుమార్, శ్రీకాంత్, నాగేశ్వరరావు, మోహన్, ప్రవీణ్, శ్రీనివాస్, శ్రీధర్, భిక్షపతి, నాగరాజు, రవీందర్, కుమార్, శంకర్, సాహితీ, ఫణీంద్ర, సురేశ్, రమేశ్, జాస్మిన్ పాల్గొన్నారు.

## కాజీపేట ఏసీపీ తిరుమల్ బదిలీ

సుబేదారి, మే 1 : కాజీపేట ఏసీపీ తిరుమల్ బదిలీ అయ్యారు. హైదరాబాద్ హైడ్రా డీఎస్పీగా తిరుమల్‌ను నియమిస్తూ గురువారం డీజీపీ జితేందర్ ఉత్తర్వులు జారీ చేశారు.

## మక్కజొన్న పంట దగ్ధం

దామెర, మే 1 : మండలంలోని తక్కళ్లపహాడ్ గ్రామానికి చెందిన దాడి భిక్షపతి, దాడి రవి, దాడి ప్రభాకర్‌కు చెందిన రెండెకరాల పైచిలుకు మక్కజొన్న పంట దగ్ధమైన ఘటన గురువారం జరిగింది. బాధిత రైతుల కథనం ప్రకారం.. గ్రామ శివారులో మూడున్నర ఎకరాల్లో మక్కజొన్న పంట సాగు చేశారు. కోతకు వచ్చిన చేనులో మంటలు చెలరేగి కంకులు కాలి బూడిదయ్యాయి. సుమారు రూ.3లక్షల వరకు నష్టం జరిగిందని, ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత రైతులు కోరారు.

## వడ్డెరగూడెంలో కొండచిలువ కలకలం

ఐనవోలు, మే 1 : మండలంలోని కక్కిరాలపల్లి శివారు వడ్డెరగూడెంలో భారీ కొండచిలువ గురువారం కనిపించడంతో గ్రామస్తులు భయాందోళనలకు గురయ్యారు. వడ్డెరగూడెం శివారులోని గుట్టబండ పైన కొండచిలువ ఉడుముల కోసం పెట్టిన ఉచ్చులో చిక్కుకొని కనిపించింది. దీంతో గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న ఎస్సై పస్తం శ్రీనివాస్ జిల్లా అటవీ శాఖ అధికారి భిక్షపతికి సమాచారం అందించారు. భిక్షపతి కాకతీయ జువాలజికల్ పార్కు రెస్క్యూ టీం సభ్యులకు తెలుపగా, మంద శంకర్, కప్పుల కృష్ణ, స్వామి ఉచ్చులో చిక్కుకొని ఉన్న కొండ చిలువను బండ సొరికే నుంచి బయటకు తీసే ప్రయత్నించారు. కానీ కొండ చిలువ బయటకు రాలేదు. అటవీశాఖ అధికారులు కొండచిలువను పట్టుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## 42 రోజుల శిక్షణ ప్రారంభించిన డీఈవో వాసంతి

హనుమకొండ చౌరస్తా, మే 1 : 42 రోజుల టెక్నికల్ టీచర్స్ సర్టిఫికెట్ కోర్స్ డ్రాయింగ్, టైలరింగ్ అండ్ ఎంబ్రాయిడరీ, మ్యూజిక్ అంశాల్లో జరిగే శిక్షణను ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాల(ప్రాక్టీసింగ్ స్కూల్) లష్కర్‌బజార్, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో డీఈవో వాసంతి ప్రారంభించారు. 1వ తేదీ నుంచి 42 రోజుల పాటు ఈ శిక్షణ ఇస్తామన్నారురు. కోర్సు ఇన్‌చార్జి వెంకటరమణరెడ్డి, సంధ్యారాణి, కో ఆర్డినేటర్ రమేశ్, ఎండీ నయీంపాషా, హనుమకొండ మండల విద్యాధికారి నెహ్రూ, శిక్షణ కేంద్రాల హెచ్ఎం జగన్నాథం పాల్గొన్నారు.

## ఉప్పల్‌లో వేసవి క్యాంపు ప్రారంభం

కమలాపూర్, మే 1 : : మండలంలోని ఉప్పల్ బాలికల ఉన్నత పాఠశాలలో వేసవి క్యాంపును మండల విద్యాధికారి శ్రీధర్ గురువారం ప్రారంభించారు. ఆరో నుంచి తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థులకు కమ్యూనికేషన్ స్కిల్స్, కాలిగ్రఫీ, ఇండోర్ గేమ్స్, ప్రైమరీ గణితం, మోరల్ ఎడ్యుకేషన్, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ అంశాల్లో ఉదయం 8 నుంచి 11గంటల వరకు శిక్షణ ఇస్తారన్నారు. హెచ్ఎంలు వాణి, నిర్మల, ఏఏపీసీ సభ్యురాలు నద్దునూరి రాణి, సంపత్‌రావు, శ్రీనివాస్, ప్రసాద్, సత్యపాల్, రాణాప్రతాప్, సీఆర్‌పీలు సుభాశ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## రాఘవేందర్, మహేందర్‌రెడ్డికి శ్రమశక్తి అవార్డులు



హైదరాబాద్‌లో శ్రమశక్తి అవార్డులను అందుకుంటున్న రాఘవేందర్, మహేందర్‌రెడ్డి


కాజీపేట/హనుమకొండ, మే 1 : హైదరాబాద్ రవీంద్రభారతిలో తెలంగాణ రైల్వే ఎంప్లాయీస్ జేఏసీ కన్వీనర్, కార్మిక నాయకుడు దేవులపల్లి రాఘవేందర్‌కు కార్మిక దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక శ్రమశక్తి అవార్డు అందజేసింది. అలాగే ఐఎన్‌టీయూసీ అనుబంధ తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ -327 టీజీ ఎన్పీడీసీఎల్ శాఖ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి శ్రమశక్తి అవార్డు అందుకున్నారు. వీరికి కార్మిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిశోర్ శ్రమశక్తి అవార్డులు అందజేశారు.

## గిరిజనుల హక్కుల సాధనకు చలో ఖమ్మం

హనుమకొండ, ఏప్రిల్ 1 : గిరిజన హక్కుల సాధనకు జూన్ ఒకటో తేదీన చలో ఖమ్మంకు నంగారా భేరి పిలుపునిచ్చింది. గురువారం నక్కలగుట్టలోని ల్యాండ్‌మార్క్ హోటల్‌లో జరిగిన లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర స్థాయి సమావేశం రాష్ట్ర అధ్యక్షుడు రాజేశ్ నాయక్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. గోర్ బోలి లిపిని కేంద్ర ప్రభుత్వం 8వ షెడ్యూల్‌లో చేర్చాలని, ఎస్టీల 10 శాతం రిజర్వేషన్‌ను 9వ షెడ్యూల్‌లో చేర్చాలని, రిజర్వేషన్ 7.5 నుంచి 14 శాతానికి పెంచాలని, గిరిజనులు సాగు చేస్తున్న పోడు భూములకు పట్టాలివ్వాలని, జీవో ఎంఎస్ నంబర్ 18 ప్రకారం ట్రైబల్ అడ్వైజరీ కమిటీ ద్వారా ఏజెన్సీ ప్రాంతాల్లో వంద శాతం రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జాతీయ జనరల్ సెక్రటరీ నరేందర్ పవార్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రకాశ్ రాథోడ్, సురేశ్ నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు తేజావత్ వాసునాయక్, శీను నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాలు నాయక్, కార్యదర్శి గోవింద్ నాయక్ పాల్గొన్నారు.

# ‘గౌరవెల్లి’ భూ సేకరణ ప్రక్రియ పూర్తి చేయండి

- గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవేకు భూములిచ్చిన రైతులకు పరిహారం వెంటనే చెల్లించాలి
- కలెక్టర్ ప్రావీణ్య



మాట్లాడుతున్న కలెక్టర్ ప్రావీణ్య

హనుమకొండ, మే 1 : గౌరవెల్లి ప్రాజెక్టు కాల్వ కోసం వేలేరు, భీమదేవరపల్లి మండలాల్లో భూ సేకరణ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ ప్రావీణ్య రెవెన్యూ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో కాల్వ కోసం చేపడుతున్న భూ సేకరణ ప్రక్రియ, పరకాల నియోజకవర్గంలోని గ్రీన్ ఫీల్డ్ హైవే కోసం భూములు ఇచ్చిన రైతులకు పరిహారం చెల్లింపు, జాతీయ రహదారుల నిర్మాణ పనుల్లో పూర్తి చేయాల్సిన వాటిపై హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేశ్, నారాయణ, నేషనల్ హైవేస్ ప్రాజెక్టు డైరెక్టర్ దుర్గాప్రసాద్, మేనేజర్ సంపత్‌రావు, అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గౌరవెల్లి కాల్వ కోసం చేపట్టిన భూ సేకరణ ప్రక్రియను మే చివరిలోగా ప్రాథమిక డిక్లరేషన్ పూర్తి చేయాలని ఆర్డీవో రాథోడ్ రమేశ్‌ను ఆదేశించారు. గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవేలో భాగంగా భూములు కోల్పోతున్న పరకాల, దామెర, శాయంపేట, ఆత్మకూరు మండలాల పరిధిలోని గ్రామాల నిర్వాసితులకు వెంటనే పరిహారం చెల్లించాలని ఆర్డీవో నారాయణను ఆదేశించారు. తహసీల్దార్లు విజయలక్ష్మి, జ్యోతి వరలక్ష్మీ దేవి, జగన్మోహన్ రెడ్డి, సత్యనారాయణ పాల్గొన్నారు.

**అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి..**

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. నియోజకవర్గంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులపై కలెక్టర్, అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి సమక్షంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్, ఇంటెగ్రేటెడ్ మోడల్ స్కూల్ ఏర్పాటు, కాజీపేట బస్టాండ్, ఆర్వోబీ తదితర అభివృద్ధి అంశాలపై చర్చించారు. నియోజకవర్గంలో ఏర్పాటు చేయనున్న ప్రభుత్వ సంస్థల భవనాలకు అనువైన ప్రభుత్వ భూములను గుర్తించాలన్నారు. తహసీల్దార్ బావుసింగ్, కుడా పీవో అజిత్‌రెడ్డి పాల్గొన్నారు.

**పరిశుభ్రమైన తాగునీరు సరఫరా చేయాలి..**

జిల్లాలోని ప్రతి గ్రామం, ఆవాసాలకు పరిశుభ్రమైన తాగు నీరు సరఫరా చేయాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో తాగునీటి సరఫరా, ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్లు, రాజీవ్ యువ వికాసంపై అధికారులతో సమావేశం నిర్వహించారు. అవసరమైన చోట అద్దె ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలన్నారు. జీడబ్ల్యూఎంసీ పరిధిలో సైతం తాగునీటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. క్లోరినేషన్ సరిగ్గా జరిగే విధంగా కార్యదర్శులు చూడాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు వెరిఫికేషన్ ప్రక్రియ వేగంగా చేయాలని ఆదేశించారు. బేస్మెంట్ దశకు వచ్చిన లబ్ధిదారులకు బిల్లు చెల్లింపు కోసం ఆన్‌లైన్ చేయాలన్నారు. రాజీవ్ యువ వికాసం లబ్ధిదారుల ఎంపిక జాబితా ఈ నెల 10వ తేదీ నాటికి పూర్తి కావాలాన్నారు. అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, జిల్లా గృహ నిర్మాణ శాఖ పీడీ రవీందర్, డీపీవో లక్ష్మి రమాకాంత్, మిషన్ భగీరథ ఎస్ఈ మల్లేశం, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాలరాజు, కాజీపేట మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రవీందర్, జిల్లా మైనారిటీ వెల్ఫేర్ అధికారి మురళీధర్‌రెడ్డి, సోషల్ వెల్ఫేర్ అధికారి శ్రీలత, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి ప్రేమకళ, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నవీన్ కుమార్ పాల్గొన్నారు.

**ఉత్తమ సేవలను అందించిన రామ్‌రెడ్డి..**

బీసీ సంక్షేమ శాఖ అధికారిగా రామ్ రెడ్డి ఉత్తమ సేవలు అందించారని కలెక్టర్ అన్నారు. కలెక్టరేట్‌లో జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి మురళీధర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన రామ్‌రెడ్డి ఉద్యోగ విరమణ సన్మానోత్సవ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా బీసీ వెల్ఫేర్ డీడీగా పనిచేసే జాయింట్ డైరెక్టర్‌గా ఉద్యోన్నతి పొంది విరమణ పొందిన రామ్‌రెడ్డి-స్వర్ణలత దంపతులను సన్మానించారు. జిల్లా రెవెన్యూ అధికారి వైవీ గణేశ్, జిల్లా ఖజానా శాఖ అధికారి శ్రీనివాస్ కుమార్, టీజీవో రాష్ట్ర ఉపాధ్యక్షుడు జగన్మోహన్ రావు, జిల్లా అధికారులు అప్పయ్య, బాలరాజు, సంజీవరెడ్డి, నవీన్ కుమార్ పాల్గొన్నారు.

## ఎర్లీ బర్డ్ ఆఫర్ పొడిగింపు

**మే 7 వరకు ఆస్తి పన్ను చెల్లింపులపై 5 శాతం రాయితీ**

వరంగల్, మే 1 : ముందస్తు ఆస్తి పన్ను చెల్లింపుల(ఎర్లీ బర్డ్ స్కీమ్)ను ప్రభుత్వం వారం రోజులు పొడిగించింది. ఈ మేరకు రాష్ట్ర పురపాలక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఏప్రిల్ 30వ తేదీగా ఉన్న చివరి గడువును మే 7వ తేదీ వరకు పొడిగించింది. వినియోగదారులు పన్ను చెల్లించి ఆస్తి పన్నుపై 5 శాతం రాయితీ పొందాలని ప్రభుత్వం కోరింది.

## పైప్‌లైన్ పనులను వెంటనే ప్రారంభించాలి

**మేయర్ గుండు సుధారాణి**

వరంగల్, మే 1 : నగరంలోని జెమిని టాకీస్ నుంచి 12 మోరీల వరకు పైప్ లైన్ పనులను వెంటనే చేపట్టాలని మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. గురువారం ఆమె పైప్‌లైన్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పోతన నగర్ ప్రాంతంలో పాతపైప్ ఉండడంతో ఎక్కువ లీకేజీ ఏర్పడి నీరు వృథా అవుతున్న నేపథ్యంలో కొత్త పైప్‌లైన్ కోసం టెండర్లు పూర్తయిన క్రమంలో తక్షణమే పనులు ప్రారంభించాలన్నారు. ఈ పైప్‌లైన్ ద్వారా అత్యవసర పరిస్థితుల్లో బీరన్నకుంట, పెరుకవాడ రిజర్వాయర్లకు నీటిని సరఫరా చేసే అవకాశం ఉంటుందన్నారు. ట్రాఫిక్‌ను మళ్లించి వేగంగా పైప్‌లైన్ పనులను పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో ఈఈ రవికుమార్ పాల్గొన్నారు.


## బాలగోకులం శిక్షణ శిబిరం ప్రారంభం

పోచమ్మమైదాన్, మే 1 : విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించడానికి ‘బాలగోకులం’ పేరుతో ఉచితంగా వేసవి శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆర్ఎస్ఎస్ వరంగల్ విభాగ్ సంఘచాలక్ ప్రొఫెసర్ చిలుకమారి సంజీవ తెలిపారు. మాధవ స్మారక సమితి, వరంగల్ శాఖ ఆధ్వర్యంలో హనుమకొండ కాకాజీ కాలనీలోని శ్రీ వివేకానంద యోగా కేంద్రంలో ఉచిత శిక్షణ శిబిరాన్ని గురువారం ప్రారంభించారు. డాక్టర్ బందెల మోహన్‌రావు, ఊట్కూరి మనోహర్, లెక్కల జలంధర్‌రెడ్డి, దాస్యం రామానుజం, బాలగోకులం నిర్వాహకులు ఆర్ లక్ష్మణ్ సుధాకర్, సత్తు రామనాథం, శ్రీనివాస్, అనురాధ, చక్రధర్ పాల్గొన్నారు.

## పది ఫలితాల్లో డిస్నీల్యాండ్ విద్యార్థుల విజయభేరి



తుత్తురు హర్షిణి



బానోత్ శ్రీమాన్

దామెర, మే 1 : మండలంలోని ఓగ్లాపూర్ శివారులోని డిస్నీల్యాండ్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు పది ఫలితాల్లో వరుసగా 20వ సారి కూడా తమ సత్తా చాటి విజయభేరి మోగించారు. తుత్తురు హర్షిణి, బానోతు శ్రీమాన్ 569మార్కులతో అగ్రస్థానంలో నిలిచారు. అలాగే 47మంది విద్యార్థులు 500 ఆపై మార్కులు సాధించారు.133 మంది విద్యార్థులకు 130మంది విద్యార్థులు ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణత పొందారు. ఇంతటి అద్భుత విజయాలను సాధించిన విద్యార్థులు, ఉపాధ్యాయులను పాఠశాల వ్యవస్థాపకులు దయ్యాల మల్లయ్య, దయ్యాల సదయ్య, బాలుగు లక్ష్మీనివాసం, డైరెక్టర్లు శోభారాణి, రాకేశ్‌భాను, దినేశ్‌చందర్ అభినందించారు.

## పీహెచ్‌సీని తనిఖీ చేసిన డీఎంహెచ్‌వో

ధర్మసాగర్, మే 1 : ధర్మసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి అప్పయ్య గురువారం తనిఖీ చేశారు. రికార్డులు, లేబొరేటరీ, ఫార్మసీ, ప్రసూతి గదులను పరిశీలించారు. అనంతరం ఎల్కుర్తిలోని సబ్‌సెంటర్‌ను సందర్శించారు. సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. ఆయన వెంట డాక్టర్లు శ్యాంప్రసాద్, స్వాతి, హెల్త్ సూపర్‌వైజర్ రామ్మోహనరావు ఉన్నారు.

## రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

**మంత్రి పొన్నం ప్రభాకర్**



హనుమకొండ, మే 1 : జిల్లాలో ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోగా రైతుల అకౌంట్‌లో డబ్బులు పడేలా జిల్లా అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. తాలు, తూకం పేరుతో రైతులను ఇబ్బంది పెట్టవద్దన్నారు. కొనుగోలు కేంద్రాల్లో సమస్యలు ఉంటే రైతులు టోల్ ఫ్రీ నంబర్18004250333కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. కేంద్రాల్లో రైతులకు తాగునీరు, రాత్రి వేళ ఇబ్బందులు లేకుండా విద్యుత్ దీపాలు ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు.

## కారును ఢీకొట్టిన లారీ

ఆత్మకూరు, మే 1 : గూడెప్పాడ్ సమీపంలోని అక్షయ హోటల్ వద్ద గురువారం కారును వెనుక నుంచి లారీ ఢీ కొట్టిందని ఎస్సై తిరుపతి తెలిపారు. హనుమకొండ నుంచి కారులో పిన్నా మహేందర్, శ్రీనివాస్ ములుగు జిల్లాకు వెళ్తున్నారు. గూడెప్పాడ్ సమీపంలో వెనుక నుంచి లారీ ఢీ కొట్టడంతో కారు డ్యామేజీ అయిందన్నారు. లారీ డ్రైవర్ బేర రామ్‌పై చర్యలు తీసుకోవాలని పిన్నా మహేందర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## కుల గణన నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

హనుమకొండ, మే 1 : భారత ప్రభుత్వం జన గణనలో భాగంగా కుల గణన చేపట్టాలనే నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని బీసీ జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు తెలిపారు. హనుమకొండలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 1951 నుంచి ఇప్పటివరకు ఏడు పర్యాయాలు జనాభా లెక్కల సేకరిస్తే ఒక్కసారి కూడా కులగణన చేపట్టకపోవడం వల్ల దేశంలో మెజారిటీ ప్రజలైన బలహీన వర్గాలకు అన్యాయం జరిగిందన్నారు. కుల గణన ద్వారా దేశంలో సామాజిక న్యాయ సాధనకు తొలి అడుగు పడుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.

## ఉపాధి పనుల తనిఖీ

నడికూడ, మే 1 : మండలంలోని కంఠాత్మకూర్, కౌకొండ గ్రామాల్లో ఉపాధి పనులు, నర్సరీలను గురువారం ఏపీడీ శ్రీనివాస్‌రావు తనిఖీ చేశా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూలీలకు రోజువారీ వేతనం రూ.307 వచ్చేలా చూడాలని, షేడ్ నెట్లు, తాగు నీటి సౌకర్యం కల్పించాలని, కూలీల హాజరు శాతం పెంచాలని, మొక్కలు ఆరోగ్యంగా పెరిగేలా చూడాలని తెలిపారు. ఏంపీడీవో విమల, ఏపీవో విద్యావతి పాల్గొన్నారు.

## క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్ : ఎంపీ కావ్య

హనుమకొండ చౌరస్తా, మే 1: క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని వరంగల్ ఎంపీ కడియం కావ్య అన్నారు. హనుమకొండ జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలోని బాస్కెట్‌బాల్ కోర్టులో గురువారం వేసవి క్రీడా శిక్షణ శిబిరాల ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. క్రీడల్లో రాణించేవారికి ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు పేరు వస్తుందని తెలిపారు. అంతర్జాతీయ చెస్ క్రీడాకారుడు అర్జున్, పారా ఒలింపిక్‌లో కాంస్య పతకం సాధించిన దీప్తిదివాంజీ మన జిల్లా క్రీడాకారులు కావడం గర్వకారణమన్నారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. వేసవి శిక్షణ శిబిరాల ఆన్‌లైన్ నమోదులో రాష్ట్రంలోనే హనుమకొండకు మొదటి స్థానం రావడం అభినందనీయమని, ఇందుకు కష్టపడ్డ జిల్లా క్రీడాధికారి అశోక్‌కుమార్‌ను అభినందించారు. క్యాంప్‌కు సుమారు 2,700 మంది క్రీడాకారులు ఇప్పటివరకు పేరు నమోదు చేసుకున్నారు. కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ అజీజ్‌ఖాన్, హ్యాండ్‌బాల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి శ్యామల పవన్ కుమార్, బ్యాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి రమేష్‌రెడ్డి, ఖోఖో అసోసియేషన్ కార్యదర్శి శ్యాంప్రసాద్, శ్రీనివాస్‌రెడ్డి, సృజన్‌కాంత్, వీరన్న, శ్రీనివాస్ రెడ్డి, ఎర్రగట్టుస్వామి, కోచ్‌లు, పీఈటీలు, పీడీలు పాల్గొన్నారు. కాగా, సమ్మర్ క్యాంప్ ప్రారంభోత్సవం సందర్భంగా సుమారు 4 వేల మంది క్రీడాకారులతో పాటు వారి తల్లిదండ్రులు వచ్చారు.




వేసవి క్రీడా శిక్షణ శిబిరాల ప్రారంభోత్సవంలో మాట్లాడుతున్న వరంగల్ ఎంపీ కడియం కావ్య, పక్కన ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి